# Department of Chemistry students Selected in Campus Interviews

09.05.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం (మే9వ తేదీ 2018) వర్శిటీలోని రసాయనశాస్త్ర విభాగంలో విభాగాధిపతి సమక్షంలో ల్యూటిస్ పార్మస్యూటికల్స్ కంపెనీ, హైదరాబాదు వారు 2017-18వ బ్యాచ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ జరుపబడింది. దీనికి గాను కెమిస్ట్రీ విద్యార్థులు సుమారుగా 25 మంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా కంపెనీ వారు ఎక్కువ మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం కెమెస్ట్రీ విభాగంలో సుమారు 70 నుంచి 80 శాతం మంది విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు మరియు పూర్వపు విద్యార్థులు ఇప్పుడు మంచి విభాగాలలో రాణిస్తున్నారు.

ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డా.కేశవమూర్తి, విభాగాధిపతి డా.శోభారాణి, ల్యూటిస్ కంపెనీ అనలిటికల్ మేనేజర్ సురేష్ మరియు హెచ్.ఆర్.ఇన్‌చార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

